క్లుప్తంగా

హెల్మెట్ తప్పనిసరి



నల్లబెల్లి : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. మద్యం మత్తులో ద్విచక్రవాహనాలు నడిపివారే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని చెప్పారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ ప్రభాకర్, రవీందర్, కానిస్టేబుల్ వేణు, ప్రజలు పాల్గొన్నారు.

ఏఓకు ఒకేషనల్ అవార్డు



గీసుకొండ : మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్‌బాబును రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ వారు ఒకేషనల్ అవార్డుతో సన్మానించారు. ఆదివారం రాత్రి జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయనను శాలువాలు, పూలమాలతో సన్మానించి మెమొంటో అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్లు డాక్టర్ శరత్‌బాబు, ఏవీ హన్మంతరెడ్డి, డిప్యూటీ గవర్నర్ రామగిరి రవీందర్, చంద్రయ్యపల్లికి చెందిన పలువురు పాల్గొన్నారు.

పరామర్శ



నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని మూడో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోరె సాంబయ్య సతీమణి కోరె నాగమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందింది. ఆమె మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్, మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్



పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయంలో సోమవారం నమూనా ఎన్నికలు(మాక్ పోలింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అక్కినపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించామని తెలిపారు.

విద్యార్థులు ప్రతిభ చూపాలి



వర్ధన్నపేట : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి ఆదర్శంగా నిలిచేందుకు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సహకారం అందిస్తోందని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. మండలంలోని తొమ్మిది జెడ్పీఎస్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతుల అనంతరం వారికి ప్రతి రోజు స్నాక్స్ ఇవ్వడానికి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు సోమవారం రూ.45,600నగదును అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రంగయ్య, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

సంగెం : విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం కలుగుతుందని సర్పంచ్ గుండేటి బాబు ఒక ప్రకటనలతో తెలిపారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నందున నేడు (మంగళవారం) రోజున ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గృహోపయోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నెక్కొండ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గీసుకొండ: నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నల్లబెల్లి: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తిరుపతిరెడ్డి



గాంధీ మార్గం అనుసరణీయం

నర్సంపేట : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు గుంటి కిషన్, మినుముల రాజు, కొంకిస జ్ఞాన్‌సాగర్, గోనె యువరాజు, మండల శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, పాలాయి శ్రీనివాస్, వేముల సాంబయ్యగౌడ్, ఓర్సు తిరుపతి, కర్నాటి పార్వతమ్మ, మేరుగు సాంబయ్య, ములుకల సాంబయ్య, తుమ్మలపల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మహాత్మా గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ సిద్ధాంతాలు నేటికి ఆచరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరూ పాటుపడాలన్నారు. పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ రఘు, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కేవీ. సుబ్బారెడ్డి, రావుల మహిపాల్‌రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, పొలిశెట్టి భానుప్రకాశ్, కొత్తకొండ గణేష్, చల్లా చందురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండల వ్యాప్తంగా మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, సర్పంచ్ బాషబోయిన ఐలయ్య, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

గీసుకొండ : మండలంలోని మరియపురంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జిల్లా అధికారులు నివాళులర్పించారు. జెడ్పీ సీఈఓ సాహితీమిత్ర, మిషన్‌భగీరథ ఈఈ వెంకట్రాంరెడ్డి, ఏఈ వెంకటేశం, సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నాయకులు కుసుంబ రఘుపతి, నల్లగొండ సుధాకర్, ఎరుకల రవిందర్, కొలిపాక పైడి, పొగుల కుమారస్వామి, కర్దూరి సురేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోనాయకులు కోడూరి సదయ్య, మునుకుంట్ల మోహన్, బొజ్జ సురేష్, పులి రాజశేఖర్, కోతి సాంబయ్య, గుండేటి చిన్ని, సంగయ్య, మెట్టుపల్లి మల్లయ్య, రామస్వామి, లచ్చయ్య, నరసయ్య, కుమారస్వామి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రశాంతి మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాజుకుమార్, మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం కర్ణకంటి రామ్మూర్తి, గిర్నిబావి పూలే గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ దేవేందర్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణ, సంధ్య, సుకుమార్, ప్రభాకర్, సోమారాణి, కోటి , రాజు, కిరణ్, సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంగెం: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఖానాపురం: మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు



దుగ్గొండి: మందపల్లిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం కర్ణకంటి రామ్మూర్తి



నర్సంపేట: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మసీద్-ఏ-ఆజం రజతోత్సవం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లలో మసీద్-ఏ-ఆజం రజతోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలకు ఖురాన్ గ్రంథాన్ని అందించారు. కార్పొరేటర్ ఆకులపెల్లి మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేష్, మహ్మద్ ఖలీల్, షహీద్‌సాబ్, కౌశల్ మహ్మద్, బేగం సార్, అజ్మత్ భాయి, రఫీక్, మహమూద్, సలీపాషా, మహమూద్ పాషా, అప్సర్, ఖలీల్ భాషా పాల్గొన్నారు.

తెలంగాణ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలి



విద్యార్థుల వివరాలు సేకరిస్తున్న గురుకుల సిబ్బంది

చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ విద్యార్థులను చేర్పించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ తెలిపారు. సోమవారం మండలంలోని చెన్నారావుపేట, జల్లి, మగ్దుంపురం గ్రామాల్లో వరంగల్‌లోని జక్కలొద్ది మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులతో కలసి ముస్లిం, మైనార్టీ కుటుంబాలను వారు కలిశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ.. మైనార్టీల్లో పేదవారు అధికంగా ఉన్నారని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించాలని సూచించారు. మూడు గ్రామాల్లో కలిపి ఐదుగురు విద్యార్థులను నూతన అడ్మిషన్లు చేయించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు భాస్కర్, శేఖరయ్య, కోటి, నరేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

‘అగ్నిపథ్’కు విద్యార్థుల ఎంపిక



ఇ.ధనేష్



ఎం.జవేందర్



బి.రాము



వేల్పుల అజయ్

ఖానాపురం : మండలంలోని అశోక్ నగర్‌లో గల తెలంగాణ రాష్ట్ర సైనిక గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అగ్నిపథ్‌కు ఎంపికై నట్లు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సైనిక్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఆర్మీ రిక్రూట్‌మెంట్(అగ్నిపథ్)ర్యాలీలో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో బీఏ సెకండ్ ఇయర్ చదువుతున్న మాలోత్ జవేందర్, బీఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్న బానోత్ రాము, వేల్పుల అజయ్, ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న ఇస్లావత్ ధనేష్ ఎంపికైనట్లు తెలిపారు. సైనిక్ స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు అగ్నిపథ్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. కాగా, ఎంపికైన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ కుమార్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ధైర్యశాలి డ్రైవర్ రాజు



రాజు, ఆర్టీసీ డ్రైవర్

నర్సంపేట : ఆర్టీసీ డ్రైవర్‌గా అనేక ఏళ్లుగా విధులు నిర్వహించాడు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ వస్తున్నాడు. అనేక సందర్భాల్లో ప్రయాణికులకు అండగా నిలిచి రారాజుగా నిలిచాడు.

నర్సంపేటకు చెందిన దూసరిపెద్ది రాజు అలియాస్ డీపీ రాజు స్టాఫ్ నంబర్ 342312తో 26వ ఏటా ఆర్టీసీలో డ్రైవర్‌గా నియామకం అయ్యాడు. పలు డిపోల్లో పని చేసి 1990సంవత్సరంలో నర్సంపేట డిపోకు వచ్చారు. 1994లో నూతనంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ బస్సుతో భద్రాచలం వైపు రాత్రి డ్యూటీపై బయలు దేరాడు. ఆ బస్సులో కండక్టర్ సీట్లో కొత్తగూడెం డీఎంతో పాటు 70మంది ప్రయాణికులతో భద్రాచలం వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో హఠాత్తుగా దోపిడీ దారులు బస్సుపై రాళ్లదాడి ప్రారంభించారు. ధైర్యంతో బస్సును నిలుపకుండా మరింత వేగంగా ముందుకు కదిలించాడు. ఈ ఘటనపై నాడు టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నిజాయితీకి మారుపేరుగా..

ధైర్య సాహసాలు ప్రదర్శించడమే కాకుండా నిజాయితీ పరుడుగా డీపీ రాజు మంచి పేరు సాధించాడు. అలాగే విధి నిర్వహణలో భాగంగా ప్రయాణికులు మర్చిపోయిన నగదుతో పాటు విలువైన బంగారు ఆభరణాలు, వస్తువులు, దుస్తులను డిపో మేనేజర్ అనుమతితో ప్రయాణికులకు అందజేసి ప్రశంసలు పొందాడు. ఉత్తమంగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఉత్తమ వాహనచోదకుడిగా గతంలో రవాణా శాఖ మంత్రి చేతుల మీదుగా ఉత్తమ డ్రైవర్ అవార్డును అందుకున్నాడు. కాగా డీపీ రాజు ఈనెల 31న పదవీ విరమణ పొందనుండడంతో అతని సేవలను అధికారులు, తోటి సిబ్బంది కొనియాడుతున్నారు.

రైతుల పంటలను కాపాడాలి



ధర్నా చేస్తున్న సీపీఎం, కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట రూరల్ : విద్యుత్ కోతల వల్ల రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, తక్షణమే 24 గంటల విద్యుత్‌ను రైతులకు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కత్తి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట మండలంలోని లక్నేపల్లిలో సోమవారం వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిరోజులుగా వ్యవసాయానికి అందించే ఉచిత విద్యుత్ కోతల వల్ల రైతులు పండించిన పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. ప్రతి రోజు రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు రైతాంగానికి తమ పంటలు కాపాడుకోవడానికి నాణ్యమైన విద్యుత్‌ను 24గంటలు సరఫరా చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామకార్యదర్శి కత్తి కట్టయ్య, నాయకులు రాజులపాటి సూరయ్య, పాత్కాల సుధాకర్, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఐలోని అశోక్, యూత్ మండల నాయకుడు ఎంబడి గణేష్, మహేందర్, కత్తి వేణు, కత్తి విక్రమ్, జింకల సంపత్, మోహన్, కరుణాకర్ రెడ్డి, గోడిశాల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నర్సంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లబెల్లి: టపాసులు కాల్చుతున్న నాయకులు

నల్లబెల్లి : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ద్విగిజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని నారక్కపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ మాట్లాడుతూ.. 145 రోజులు, 12 రాష్ట్రాలు, 4,080 కిలోమీటర్లు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భారత జాతిని ఏకం చేయడమే జోడో యాత్ర

నర్సంపేట : భారతజాతిని ఏకం చేసే లక్ష్యంతో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర దేశ వ్యాప్తంగా ప్రజల దృష్టిని ఆకర్షిస్తోందని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సోమవారం ముగియనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం జయలక్ష్మి సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని నిర్మూలించాలి



నెక్కొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకన్న



చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : సమాజంలోని అంటరానితనాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని నాయబ్ తహసీల్దార్ మధుసూదన్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎల్లాయగూడెం ఎస్సీ కాలనీలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్‌కుమార్, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, హెచ్‌డబ్ల్యూఓ మధురిమ, ఎంపీటీసీ రమాబాయి, కళ్యాణి, డాక్టర్ సరోజన, సూపర్‌వైజర్ ప్రేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, సర్పంచ్ మంద జయ జనార్దన్, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, స్వామి, ఏఈఓ రఘు ఉన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

నెక్కొండ : పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తహసీల్దార్ డీఎస్. వెంకన్న అన్నారు. మండలంలోని గుండ్రపల్లిలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో ప్రతి పౌరుడికి జీవించే హక్కు ఉందని, పౌర హక్కులకు భంగం కల్పిస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంపెల్లి రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సీమాఫర్హీన్, ఎంఈఓ రత్నమాల, ఏఓ నాగరాజు, ఏపీఎం శ్రీనివాస్, ఆర్‌ఐ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : గ్రామాలలోని ప్రజలంతా కులం, మత భేదం చూడకుండా కలిసి మెలిసి ఉండాలని తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని పొనకల్ గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనుల పట్ల ఎవరైనా అనవసరంగా కులం పేరుతో దూషిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఆర్‌ఐ ఆనంద్‌కుమార్, చిన్న స్వామి, కుమారస్వామి, సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ, ఎంపీటీసీ బండి జగన్, ఉప సర్పంచ్ తిరుపతిరావు పాల్గొన్నారు.

శివాలయం సందర్శన



పర్వతగిరి : మండలంలో పర్వతాల శివాలయాన్ని స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థినులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నర్సంపేట రూరల్: గురిజాలలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ మమత



సంగెం: గవిచర్లలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాలలో సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ గోడిశాల మమత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంచిక హరిష్, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, ఆర్‌ఎస్‌ఎస్ చైర్మన్ రాజమల్లు, గడ్డం నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

సంగెం : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కళావతి అన్నారు. మండలంలోని గవిచర్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమాశ్రీనివాస్, ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, వార్డు సభ్యులు రాజు, హేమలత, మంజుల కుమార్, నాయకులు సారంగపాణి, శ్రీనివాస్, రమేష్, సాదిక్ పాష, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పంటల సాగు నమోదు

వర్ధన్నపేట : మండలంలో పంటల సాగు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి కావొచ్చిందని మండల వ్యవసాయాధికారి రాంనర్సయ్య తెలిపారు. సోమవారం పంటల ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా పలు గ్రామాల్లో పంటల క్షేత్రాలను అధికారులు సందర్శించారు. సాగు చేసిన పంటల వివరాలు సర్వే నంబర్ల వారీగా ఏఈఓలు మొబైల్‌ల ద్వారా నమోదు చేస్తున్నారు. సాగు విస్తీర్ణం వివరాలను వెల్లడించారు. వరి 11,950 ఎకరాలు, మొక్కజొన్న 1,295 ఎకరాలు, యాసంగి పత్తి 9ఎకరాలు, కూరగాయలు 45ఎకరాలు, ఆయిల్‌పామ్ 265 ఎకరాలు సర్వే నంబర్ల వారీగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. రాంనర్సయ్య మాట్లాడుతూ రైతుల పంట క్షేత్రాల వివరాలను ఆయా పరిధిలోని ఏఈఓలు నమోదు చేసుకున్నారన్నారు. రైతులు తమ పంటలకు సోకే తెగుళ్ల, ఇతన సమస్యలపై ఏఈఓలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కుమారస్వామి, బక్కయ్య, శేఖర్, అశోక్, ఏఈఓ మౌనిక పాల్గొన్నారు.